
# పరువాల పల్లకిలో...

''యవ్వన‌ ా! వస్తూవస్తూ వాసంత సుమ దళాల పరిమ ాలను ముర ంగా మోసుకొస్తావు. పరవశాల పల్లకిలో మోహావేశాల వ సుని హుషారు గా ఊరేగిస్తావు. దనిండా గుల ాబీ అత్తరు జల్లి ుందర సురు ర లోకాన్ని అంద గా కళ్ల ముందు ఆవిష్కరిస్తావు.

అంతలోనే ఏమైం ో ఏమో, మూతి ముడుచుకుంటావు. అతి నిర్దయగా వీడ్కోలు చెబుతూ శిధిల పత్రాల శిశిర దరహాసాలను మనసు ముంగిట పల్లే రుల్లా చల్లి మరీ పరార వుతావు. యవ్వనమ ! నీ కల యిక 'కల' ఇదంట ా సే'లవ్' పుచ్చేసుకుంటావు.

ఎంత రాక్షసివి?

★★★



పెళ్లిళ్ల సీజన్.

ఊరు ఊరంతా పెళ్లి ఁ ండపంలా ఉంది.

ఏ ఇంటి ద్వారాలు త ి చూసినా మామిడి తోర ణాల స్వాగత సంబరాలే. ఏ ఇంటి ముంగిట్లోకి తొంగి చూసినా పట్టుచీ ల రెపరెపలే. కర్పూర పరిమళాల పరవ లే.

సుధీర్ వెడ్స్ సుషమ

కిరణ్ వెడ్స్ రమణి-

ఇలా పేర్లు వేరయినా జీవితంలో ఒకటి కాబోత న్న జంటలు శుభలేఖల ఆహ్వానాలే.

రోజు విడిచి రోజు ుభలేఖలు అందుకుం ) సుందర రామ్మూర్తి కళ్ల వాకిళ్లలో మనీయ రమణీయ కల్యా ణ దృశ్యాలే. ఇప్పటికే ఒకటి రెండు వివా ా వేడుకలు దర్శించి వచ్చా డు. 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' జంటల్ని, ' తకు తగ్గబొంత'ల టైపు ధూవరుల్ని వివాహ జీవితంలోకి శుభప్రదంగా అడుగు పెట్ట మంటూ ఆశీర్వదించి మరీ వచ్చాడు.

పెళ్ళిళ్ల సీజన్ మనసులో వసంతాన్ని చల్లిపోతుంది.

**A**

**అడల్ట్స్ కథ**

ఎన్ని పెళ్లిచూపుల కసరత్తు తర్వా తనో, చూసీ చూడగానే 'తొలివ లపు'లోనో ఏమో, ఎలాగో 'తాళి బంధం'తో ఒకటవుతున్న జంటల్ని చూస్తుంటే సుందర రామ్మూర్తిలో ఒకటే అలజడి.

పెళ్లిచూపులు-

శుభలేఖలు-

కళ్యాణ వాద్యాలు-

అతిథులు, బంధువుల సమక్షంలో 'మాంగల్యం తంతునా నేన

తర్వాత, ఆ తర్వాత!

సుందర రామ్మూర్తి గుండె 'లబ్‌డబ్' హెచ్చింది.

రెండు దశాబ్దాల కిందట తన జీవితంలోకి విచ్చేసిన తొలి తొల జ్ఞాపకం తొలిచేస్తున్న సవ్వడి. కళ్లవాకిళ్లలో 'తేనెవెన్నెల' కురిసి ' జాగరాన్ని' గుర్తుకు తెస్తున్న అనుభూ నరాలు జివ్వుమ లాగగా సుందర రామ్మూ జ్ఞాపకాల వెంట పరుగుల న్నాడు.

'ఓహ్! తొలిరాత్రి అను మరుపురాని మధుర కదూ!' అనుకు తడు.

ఈ లోకంలోకి అడుగుపెట్టిన తొ రోజు నుంచీ ఎన్నో రాత్రులు వస్తుంటాయి. పోతుం టాయి. కొన్ని రాత్రుల్లో పుచ్చపువ్వులా పండు వెన్నెల విరగగాస్తుంటే, మరి కొన్ని రాత్రులు అమవాస నిశీధిలో మగ్గిపో తుంటాయి.

ప్రియనెచ్చెలి ముక్కుపుడక తళతళలా ఆకాశమంతటికీ ఒకే నక్షత్రం మెరిసే రాత్రులు కొన్ని.

అయితే, ఇన్ని రాత్రుల్లోనూ 'తొలిరాత్రి' పాతికేళ్ళు బ్రహ్మచర స్వస్తి వాచకం పలికే రాత్రి.

'స్త్రీ' అనే తెలుగు వాచకాన్ని అక్షరం అక్షరం చదివే రోజది.

అపుడు, ఆరోజుల్లో నిద్ర ఆపుకునేందుకు వేడి వేడి టీ తాగడం యితీ అయితే, 'తొలిరాత్రి' వెలివేసిన నిద్రను తలచుకుంటూ మ

**పి.వి.డి.యస్. ప్రకాష్**

మధ్య 'అధరం సమర్పయామి' అంటూ పెదవి తేనె జుర్రకునే రోజు- తొలిరోజు.

ఇరవై సంవత్సరాల వెనక్కి, పాతికేళ్లప్రాయం పరువాల గేయం పాడుతున్న 'తొలిరాత్రి'లోకి అడుగుపెట్టాడు సుందర రామ్మూర్తి.

అలిమేలు మంగతాయారు తయారుగా ఉండక్కడ. సిగలో పువ్వులు. మల్లెలు, మరువాలు పరిమళాల తుఫాను సృష్టిస్తుండగా ఆమె ఎదురుచూస్తోంది ఆ గదిలో

అమ్మమ్మగారి పేరట. పాతరే!

అయితేనేం కొత్తందాలు. రెండు నెలల కిందట ఓ సాయం సమయాన పెళ్లి చూపుల్లో తొలిసారి కలిసిన చూపులు, తుమ్మెద రెక్కల్లాంటి కనురెప్పల్ని టపటప లాడిస్తూ చూస్తుంటేనే 'నేత్రపర్వం'

అర్ధరాత్రి వేళ నిద్ర బరువుకో రెప్పలు పడిపోతున్నా ఓ ఇద్దర్నీ కలిపే తంతులో ఓపిగ్గా అందరూ మేల్కొని 'పండుగ' చేస్తున్న వేళలో తలొంచి తాళికి తన మెడను అలవోకగా అందించిన అందం అది.

ఊరేగింపులో కారులో పక్క పక్కన కూర్చున్నప్పుడు అపుడపుడూ మెత్తగా తగిలే నడుం మెలిక.

సిన్మాకి రిక్షాలో తొలిసారిగా వెళ్తున్నప్పుడు ఎగుడు దిగుడు గతుకుల రోడ్డులో ఒకరిపై ఒకరు సుతారంగా ఒరిగిన దృశ్యం.

ఈ దృశ్యాదృశ్యాల నడుమ సిగ్గల మొగ్గలా కూర్చున్న మంగతాయారు.

'పెళ్లి'-

ఒక వ్యక్తి జీవితంలో అపురూపమైన ఘట్టం సుమా!

ఆకాశంలో వర్షం చినుకులకి ఆనందపడే అమాయక బాల్యం సెలవు పుచ్చుకున్న తర్వాత బుగ్గపై చిన్న మొటిమ ద్వారా శరీరంలోకి ప్రవేశించిన యవ్వన వసంతాల చిద్విలాసానికి శోభనం అందమైన బహుమానం.

''తాయారూ!'' నెమ్మదిగా పిలిచాన్నాడు.

సుందర రామ్మూర్తి ఏదో రహస్యం చెబుతున్నవాడిలా ఆమె దగ్గరకొచ్చి..

**'స్త్రీ' ఏమిటో తెలిసిపోయిన తర్వాత పెళ్లి తర్వాత వచ్చే శోభనం ముచ్చట కూడా సాదాసీదా కార్యక్రమమే అవుతుంది తప్ప జీవితాంతం వెంటాడే మధుర జ్ఞాపకం కాదు. అందుకే ఇన్నాళ్లూ మడికట్టుకునే ఉన్నాడు కూడా. అదే విషయం నెమ్మదిగా చెప్పాడు సుందరరామ్మూర్తి అర్థం చేసుకోమని చూస్తూ.**

ఒక్కసారి ఉలిక్కిపడిందామె.

బిడియపడుతూ నెమ్మదిగా కనురెప్పలు ఎత్తి అతడి వంక చూసింది.

''ఇతడు నావాడు''-

''ఈమె నా సొంతం''-

ఇద్దరిలో ఏక కాలంలో అదే భావం. అయినా, ఇంకా చనువేర్పడని కొత్తదనం. చేరువలోనే ఉన్నా తెలియని దూరం.

అతడు దగ్గరగా, ఇంకాస్త దగ్గరగా వచ్చాడు.

ఆమె కూర్చున్న చోటు నుంచి కదలనే కదలదు.

ఆరంభం ఎక్కడో తెలీని వైఖరి.

థీరీ తప్ప 'ప్రాక్టికల్స్' పరిజ్ఞానం లేని తొలకరి.

''ఏం చేద్దాం?'' చటుక్కున వచ్చింది తుంటరి ప్రశ్న- అతడి నోటి నుంచి.

''ఏమో, నాకూ తెలీదు.''

''నాకు కొత్త.''

''నాకు కూడా'' నెమ్మదిగా అంది మంగతాయారు.

''మరెలా?'' చురుగ్గా చూసిందామె. ఆ చూపులో ఈ కార్యానికి 'అనుభవం' అవసరమా? అన్న ప్రశ్న దాగుంది.

తటపటాయించాడతడు- సుందరరామ్మూర్తి.

''స్టోరీ మొదలెట్టాలనే ఉంది. ఎలాగో తెలీడం లేదు అంతే'' అన్నాడు తడబడుతూ.

నవ్వుకుంది అలిమేలు మంగతాయారు. ఆ నవ్వు అతడిపై సవాలు విసిరింది.

''సిన్మాలు చూళ్లేదా? ఎంత విజ్ఞానం అందిస్తున్నాయవి'' అనుకున్నాడు సుందర రామ్మూర్తి.

''ఏం విజ్ఞానం? అక్కడి దాకా కెమెరా కన్ను కొడుతూనే వెడుతుంది.

## గొప్పవారి రసికతలు

గొప్పవారిగా ఖ్యాతి పొందిన వారి జీవితాలలోని రసికతలు విస్మయాత్మకంగా వుంటాయి. మానవ జీవితాన్ని విపులంగా వర్ణించిన తన సుదీర్ఘమైన కావ్యం 'డివైన్ కామెడీ'లో ప్రియురాలైన 'బీట్‌రైస్'ను బ్రహ్మాండంగా స్తుతించాడు సుప్రసిద్ధ ఇటలీ రచయిత డాంటే.

ఫ్రెంచి చక్రవర్తి నెపోలియన్ జోసెఫైన్‌ను ఎంతో ప్రేమించాడు. ఫ్రెంచి నవలాకారుడు బాల్‌జాక్ ప్రేమించిన అనేకమంది అతని నిర్భాగ్యుడైన పండితునిగా మార్చారు. చివరకు ఇతడు తన 51వ ఏట మిక్కిలి ధనవంతురాలైన పోలిష్ సుందరాంగిని వివాహం చేసుకున్నాడు. సంవత్సరం దాటకుండానే బాల్‌జాక్ మరణించాడు.



పోలిష్ గాయకుడు, వాగ్గేయకారుడు అయిన ఫ్రెడ్రిక్ చాసిన్ జీవితంలో ఎంతోమంది అందగత్తెలను ప్రేమించాడు. ఈయన 39 సంవత్సరాల వయసులోనే మరణించాడు.

సుప్రసిద్ధ బ్రిటీష్ సినీనటుడు చార్లీచాప్లిన్ అనేకమంది స్త్రీలతో సంబంధాలు పెట్టుకున్న వ్యభిచారిగా పరిగణింపబడ్డాడు. ఈయన నాలుగుసార్లు వివాహం చేసుకున్నాడు. 54 సంవత్సరాల వయస్సులో 19 సంవత్సరాల వయస్సుగల ఊనాఓనీల్‌ను వివాహం చేసుకుని సుఖంగా సంసారం చేసాడు.

300 సంపుటాల అద్భుతమైన కల్పిత కథలు వ్రాసిన ఫ్రెంచి రచయిత అలెగ్జాండర్ డ్యూమస్ తన 22వ ఏట భార్యను పారిస్‌లో ఒక గృహంలో ఉంచాడు. ఇంకో భార్యను, కుమారుని మరో ఇంట్లో వుంచాడు. ఒకసారి ఇతడు తన మేనకోడలు అని చెప్పుకుంటూ ప్రయాణం చేసిన ఆమె వాస్తవంగా ఇతడి కొత్తభార్య అన్న విషయం తర్వాత తెలిసింది.

**-పి.వి. రమణకుమార్**

సడన్‌గా సెన్సార్ కత్తెర. గు ్తుందేమో? అసలు దృశ్యం చీకట్లో కలిసిపో తుంది'' అతడి మనసు అత కిచ్చిన సమాధానం.

'గుడిగోపురాలు చూడ దా?' అంతరంగంలో మరో ప్రశ్న.

'చూసాను. అదరహో ( ్పించే ఖజురహో నుంచి కోణార్క్ వరకూ శిల లపై చెక్కిన అపురూప శిల్పా ు.'

'ఆ రాతిలోనే రాగాలు పలికినపుడు 'నాతి'లో రాగాలు పలికించ లేమా?'

హుషారొచ్చింది సుందర రామ్మూర్తికి. నెమ్మదిగా పక్కన చేరాడు. ఆమె చేయందుకున్నాడు.

'నాతి చరామి' అన్పించి ది. చటుక్కున అక్కున చేర్చుకున్నాడు. ఒక్క సారి ఈ దాడికి ఆమె బెంబే ిపోయింది. ఇంకా చెప్పాలంటే బెదిరిపోయింది కూడా. అతడ్ని వదుల్చుకు ి.

స్పర్శ–వేలి చివర్లు కలవ ం–జారిన పైట జావళి పాడడం–

ఆమె శిగలో అందంగా ( మరిన మరువపు దండ నుంచి వీచే గాలి పరిమళాలు పంచడం–

తాళి కట్టిన భార్యతోనే కౌగిలి తొలిఅనుభవాలు పంచుకుంటేనే బాగుం టుందనే సిద్ధాంతం అతడిది. అందుకే ఇంత బెరుకు.

'స్త్రీ' ఏమిటో తెలిసిన ాున తర్వాత పెళ్లి తర్వాత వచ్చే శోభనం ముచ్చట కూడా సాదాసీదా కార్యక్రమమే అవుతుంది తప్ప జీవితాంతం వెంటాడే మధుర జ్ఞాపకం కా ు. అందుకే ఇన్నాళ్లూ మడికట్టుకునే ఉన్నాడు కూడా. అదే విషయం నెమ్మ ిగా చెప్పాడు సుందరరామ్మూర్తి అర్థం చేసుకో మని చూస్తూ.

''నాదీ అదే పరిస్థితి. అం ుకే, ఇలా..!'' అందామె.

ఇంతలో భళ్లున తెల్లారిం ి.

ఎంతో ఊహించుకున్నా ఏమీ జరుగని తొలిరాత్రి అది. ఆ మర్నాటి ఉదయం నుంచీ రాత్రయేం ుకు ఒకటే నిరీక్షణ.

''అమ్మాయీ! అల్లుడిగ ిరేం కావాలో చూడు'' వంటింటి నుంచి అత్త గారి పురమాయింపు.

టీ, టిఫిన్, మంచినీళ్లు అందించి తేరిపారా చూసేలోపునే లేడిపిల్లలా తుర్రున పారిపోవడం. పెళ్లికొచ్చిన దగ్గరి బంధువులతో దొరకని ఏకాంతం.

రెండో రోజూ మరికాస్త దగ్గరై 'పెదవి తాంబూలం' పుచ్చుకుంటే, ముచ్చ టైన మూడోరోజుకి ఆ ముచ్చట కాస్త తీరింది. ఆ తర్వాత నుంచి ఎన్నో రాత్రులు ఆమె చేతిగాజుల సుశ్రావ్య సంగీత ఝరిలో మునిగి తేలుతూండేవి. శిగలో పూలు ఎన్నో అనుభవాలకు పరిమళాలు అద్దాయి. ఒకరిద్దరుగా మారి ఇద్దరొకటై అలా ఒకటైన ఆ ఇద్దరూ మరో ఇద్దర్ని ఆహ్వానిస్తే–

★★★

''ఏమండోయ్! సుందర రామ్మూర్తిగారూ!'' ఆత్మీయంగా పిలిచింది అర్ధాంగి అలిమేలు మంగతాయారు.

''ఏమిటోయ్ తాయారూ'' అన్నాడతడు కలల ప్రపంచంలో నుంచి ఇలకి జారుతూ.

''ఎవరో ఇచ్చిన శుభలేఖలు పట్టుకుని తన్మయంగా గతంలోకి జారిపో వడం కాదు, మీరూ ఇక శుభలేఖ అందించే సమయం ఆసన్నమైంది..'' చెప్పింది మంగతాయారు.

''అంటే..!''

''అంటే ఏమిటి? శిరీష పెళ్లి సంగతి ఆలోచించరా ఏం? మాఘమాసం దగ్గరపడుతోంది. కావాల్సిన సరంజామా చెబుతాను, లిస్టు రాసుకోండి'' అంది.

''అలాగే, అలాగే'' అన్నాడు సుందరరామ్మూర్తి.

ఒకసారి అద్దంలోకి చూసుకున్నాడతడు.

నెరసిన జుత్తు. చూపు తగ్గిన కళ్లకు కళ్లజోడు. వార్ధక్యం–'నేనొస్తున్నాను సుమా' అంటూ పంజా విసురుతున్న అలజడి.

అనుకోకుండా ఓ నిట్టూర్పు వెలువడింది.

యవ్వనమా! వస్తూ వస్తూ వాసంత సుమదళాల పరిమళాలను మురి పెంగా మోసుకొస్తావు. పరవశాల పల్లకిలో మోహావేశాల వయసుని హుషా రుగా ఊరేగిస్తావు. ఎదనిండా గులాబీ అత్తరు జల్లి సుందర సురుచిర లోకాల్ని అందంగా కళ్లముందు ఆవిష్కరిస్తావు. అంతలోనే ఏమైందో ఏమో మూతి ముడుచుకుంటావు.

ఎంత రాక్షసివి? ★

---

## తప్పులే దారి చూపే దిక్సూచీలు

మనం చేసే తప్పులే మన జీవితానికి దారి చూపే దిక్సూచిలు అవుతాయి. ఏ నిర్ణయమూ తప్పుడు నిర్ణయం కాదు. అసలు ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడమే తప్పు. త న నిర్ణయానికి రాక, కాలయాపన చేయడం మరిం తప్పు.

ప్రతి మనిషీ పాజిటివ్ భా ాలతో తన అపూర్వ శక్తి సామర్థ్యాలను పెంచుకుం ూ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలి. మన జీవిత మన మనస్తత్వం మీదే ఆధారపడి వుంటుంది. ి తంలో మనం సాధించే విజయ ి మాత్రం, మన తెలివి, జ్ఞానం, వివేకం మీద ఆధారపడి వుండాలని తె ు. విజ యానికి ముఖ్యంగా కావలసిం ి ఎప్పుడూ ఏకాభి ప్రాయం, దీక్ష, పట్టుదల! వి ుం ఎవరినీ దానం తట అది వలచిరాదు. శక్తివం ం లేని నిరంతర కృషి అవసరం. మనకెదురయే కష్టాలు, నష్టాలు, పరాజయాలు చూసి, అధైర్య డకుండా దృఢంగా వున్నప్పుడే విజయం మన సొ ం తమవుతుంది.

కుటుంబంలోగానీ, ఉద్యో గంలోగానీ నిర్దిష్ట మైన లక్ష్యాలను, ప్రణాళికలన ఏర్పరచుకోవాలి. ఇంట్లో, ఆఫీసులో మన అవసరాలను గుర్తించి మన లుకోవాలి. మన లక్ష్యాలు, గమ్యాలు, ఆశయాలు స్పష్టంగా తెలుసుకోవాలి. కాస్త ఆలస్యమైనా వాటిని సాధించాలి. మనలోని ఓర్పుకు, పట్టుదలకు, దృఢ నిశ్చయానికి ఫలితం తప్పక వుంటుంది. నిరాడంబ రంగా, నిష్కపటంగా, నిష్కళంకంగా వ్యవహ రిస్తూ, జీవితంలో వివిధ రంగాల్లో అందరితో కలు పుగోలుతనంగా ఉండటం వల్ల మంచి ఫలితాలను సాధించవచ్చు. జీవితంలో దిగ్విజయాన్ని పొందిన వారంతా, అందరితో కలిసిమెలిసి తిరిగే స్వభావం, సామర్థ్యం వున్నవాళ్ళే. జీవితంలో అసలు ఏ తప్పులూ చేయనివాళ్ళు, ఏ పనినీ దిగ్విజయంగా కొనసాగించలేరు. కాబట్టి సాహసంతో ప్రయత్నిం చడం వల్ల, తప్పులే మార్గాలు చూపే దిక్సూచిలవు తాయి. ఎవరి తప్పులు వారు తెలుసుకొని, సరిది ద్దుకోడానికి కొన్ని సూత్రాలు వున్నాయి.

అవి, నలుగురూ మనల్ని తెలుసుకుని మెచ్చు కునే ముందు, ఆ నలుగుర్ని మనం పూర్తిగా విశ్వ సించాలి. మంచి ఆశయాలను పెంచుకోవాలి. మనలో మానసిక శక్తిని చైతన్యవంతం చేసుకోవాలి. అప్పుడు ఆశించిన కొద్దీ ఫలితం లభిస్తుంది. స్నేహి తులకీ, ఆప్తులకీ అందుబాటులో వుండాలి. సహాయం చేయగలిగినప్పుడు చేయాలి. సంతో షంతో జీవితాన్ని ఫలప్రదం చేసుకోవాలి. ఎంత ఎత్తుకైనా పైపైకి సహనంగా ఎక్కాలి. ప్రత్యేకంగా మనదే అని చెప్పుకోతగ్గ హుందాతనాన్ని, వ్యక్తి త్వాన్ని సంపాదించుకోవాలి. ఒకరు చేసిన ఉపకారం మరచిపోకూడదు. కృతజ్ఞత, విశ్వాసం వ్యక్తిత్వానికి వన్నెతెచ్చే గుణాలు. వీటిని విస్మరించకూడదు. చేతనైనంత సహాయాన్ని ఇతరు లకు చేయడానికి మనమెప్పుడూ సిద్ధంగా వుండాలి. ఇలాంటి మనస్తత్వం అలవరచుకుంటే, ఎవరి తప్పులు వారికి స్పష్టంగా కనబడతాయి. సరి దిద్ది, ముందుకు నడిపిస్తాయి.

–వి.ఎస్.